క్లుప్తంగా

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికురాలికి దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే

సాక్షి, భీమవరం: పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దడంలో పారిశుధ్య కార్మికుల శ్రమ ప్రత్యేక మైందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పా రిశుధ్య కార్మికులకు చీరలు, యూనిఫా మ్స్, కొబ్బరినూనె, సబ్బులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామ కృష్ణ, ఎంహెచ్ఓ వేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

సాక్షి, భీమవరం: తాడేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీని వాస్ వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. రూ.2 లక్షల ఖర్చుతో కెమెరాలకు వైఎస్సా ర్‌సీపీ నాయకులు నామన మహేష్, మట్టా ఏసు ఖర్చుచేయడం అభినందనీయమన్నారు. రూరల్ ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ దొం గతనాలను అరికట్టడంలో భాగంగా గ్రామాల్లో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పా టు చేస్తున్నట్టు చెప్పారు. పంచాయతీ కార్య దర్శి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ కోమటి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొట్టి కుటుంబరావు, తిరుమాని ధనుంజయ, కె.పా పారాయుడు, నామన నాని పాల్గొన్నారు.

పూడిక తీత పనులు చేపట్టండి

భీమవరం అర్బన్: గ్రామాల్లో ఎన్నార్జీఈఎస్ పనుల ద్వారా పంట బోదెలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ఎన్నార్జీఈఎస్ పీడీ రాజేశ్వరరావు ఆదేశించారు. భీమవరం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2023లో నూతనంగా చేపట్టబోయే ఎన్నార్జీఎస్ పనులపై ఆయన సమీక్షించారు. ఏపీఎం విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పీఏ, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీ రింగ్ కళాశాల వద్ద విద్యార్థులకు డ్రగ్స్‌కి వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి హోర్డింగ్‌తోపాటు కళాశాల ఆవరణలో బ్యానర్లు ఏర్పాటుచేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్‌బ్యూరో (సెబ్) ఇన్‌స్పెక్టర్ వీవీవీఎ స్ఎస్ వర్మ తెలిపారు. బుధవారం కళాశాల ప్రధానగేటు వద్ద హోర్డింగ్ ఏర్పాటుచేసిన సం దర్భంగా వర్మ మాట్లాడారు. కళాశాల ఉపాధ్య క్షుడు సాగి విఠల్ రంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్ల పంపిణీ

ఉండి: జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం అత్యంత మెరుగ్గా ఉం టుందని ప్రముఖ దాత పెన్మెత్స హనుమంత రాజు, సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి అన్నారు. బుధవారం యండగండిలో జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా దాత హనుమంతరాజు తన తల్లిదండ్రులు బాపిరా జు సుబ్బాయమ్మల జ్ఞాపకార్థంగా గ్రామంలో 1300 గృహాలకు, స్కూల్స్, కళాశాల, లైబ్రరీ, బ్యాంకులు,దుకాణాలకు డస్ట్‌బిన్‌లు అందజే శారు. సీహెచ్ రవికుమార్ పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్‌లో మరిన్ని సదుపాయాలు

ఉండి: మండలంలోని చెరుకువాడ గ్రామం లోని ముత్యాలమ్మ గుడివద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణానికి మరిన్ని సదు పాయాలు కల్పిస్తున్నామని సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) తెలిపారు. రెండో దఫా జరుగుతున్న పూడిక పనులను సర్పంచ్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడివద్ద గల లేఅవుట్‌లో గతంలో చేసిన పూడిక సరిపడ కపోవడంతో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసిం హరాజు సూచనల మేరకు మరోసారి పూడిక చేయిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. కార్యక్ర మంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కొం డవేటి సత్తిబాబు, ఉప సర్పంచ్ నడింపల్లి వెం కట్రాజు, కార్యదర్శి కేశిరెడ్డి గోపాలకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



ఆకివీడు జెడ్పీ హైస్కూల్లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



సిద్ధాపురం జెడ్పీహైస్కూల్లో భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు,



పెదకాపవరం జెడ్పీహైస్కూల్లో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

ఆకివీడు: పాఠశాలల్లో సంక్రాంతి పండుగ విద్యార్థులకు ముందుగానే వచ్చేసింది. మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు బుధవారం అంబరాన్ని అంటే విధంగా విద్యార్థులు జరుపుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు పాఠశాలకు వచ్చి పండుగ చేసుకు న్నారు. పాఠశాలల్లో బొమ్మల కొలువులు, రంగ వల్లులతో కళ కళలాడాయి.భోగి మంటలు వేశారు. గాలిపటాలు ఎగు రవేశారు. పాయసం, పిండి వంటలతో విందు భోజనాలు చేశారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. ఆయా పాఠ శాలల్లో ఉపాధ్యాయులు కూడా సాంప్రదాయ దుస్తుల్లో సం దడి చేశారు.

బ్రిడ్జిపేటలో చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



బ్రిడ్జిపేట వద్ద రాట్నాల సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సాక్షి, భీమవరం: పేదలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డు బ్రిడ్జిపేట శివారులో ఏర్పాటుచేసిన రాట్నాల సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో సత్తిబాబు ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట భో గయ్య, చిన్నమిల్లి వెంకటరాయుడు, కొట్టి కుటుంబరావు, చెలంకూరి సత్య నారాయణ, రాట్నాల సత్యనారాయణ, అడపా బాబ్జి, కొండేటి సుధాకర్, పోతుల యేసు, దాయం ప్రకాష్, వేటూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయాల్లో కూడారై ఉత్సవాలు



వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కూడారై ఉత్సవం



శ్రీరంగనాథుడికి కూడారై ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): కూడారై సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారికి బుధవారం వేకువ జాము నుంచి అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచా ర్యులు విశేష పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, భక్తులు సామూహికంగా ఆలయ మండపంలో 108 ఇత్తడి పాత్రలతో అర్కాలరస అనే విశేష పాయస ప్రసా దాన్ని శ్రీవారికి ఆరగింపు సేవా చేశారు. శ్రీవారికి నక్షత్ర హారతి పచ్చ కర్పూర హారతి సమర్పణ చేశారు. భక్తులకు ఆ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం లో కార్యదర్శి కుక్కల బాల వెంకటరత్నం, తాడికొండ కోటేశ్వరరావు గుప్త, కడలి వెంకటేశ్వరరావు, మామిడి శెట్టి విజయ్ కుమార్, కూర్మదాసు భాస్కరరావు, కడలి ఫణికుమార్, భక్తులు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు విష్ణు సహస్ర పారా యణం చేశారు. 108 గిన్నెలతో కూడారై ఉత్సవం ని ర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 200 మంది మహిళలు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. భోగి రోజు 14న గోదాదేవి కల్యాణం రంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కె.రాజ్యలక్ష్మి తెలిపారు.

చిరు వ్యాపారులకు అండగా జగనన్న



మాట్లాడుతున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్రంలో చిరు వ్యాపారులకు ముఖ్యమం త్రి జగన్‌మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలి పారు. మండలంలోని పెద అమీరంలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం పీవీఎల్ విలేకరులతో మాట్లాడుతూ చిరు వ్యా పారులకు సీఎం జగన్ తోడుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాసంకల్పయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను నేరుగా చూసి వారికి వడ్డీ రాయితీని కల్పిస్తూ రూ.10 వేలు రుణం వారి ఖాతాలో జమ చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవారు కూడా ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ముఖ్య ఉద్దేశంతో సీఎం జగన్ అన్ని వర్గాల వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు.

పైళ్లమ్మ జాతర ప్రారంభం

ఉండి: మండలంలోని చిలుకూరులో పైళ్లమ్మ జాతర ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలోని అమ్మవారి ఆలయం నుంచి ఆమె పుట్టినిల్లు అయిన గ్రామంలోని అల్లూరి వెంకట్రాజు వారి ఇంటివద్దకు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కళారూపాలతో వైభవంగా ఊరేగింపుగా చేర్చారు. అమ్మవారిని పుట్టినింటికి తీసుకుని వచ్చిన అనంతరం నడి వీధికి చేర్చి అమ్మవారిని అక్కడ ప్రతిష్టించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమరాజు మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 19 వరకూ అత్యంత ప్రతిష్టాత్మకంగా పైళ్లమ్మ, పైడమ్మ వార్ల జాతర నిర్వహిస్తామని తెలిపారు.

సంక్రాంతి వరకూ గ్రామాల్లో 144 సెక్షన్

ఆకివీడు: మండలంలోని అన్ని గ్రామాల్లో 144వ సెక్షన్ అమలులో ఉందని తహసీల్దార్ ఎస్.వెంక టేశ్వరరావు చెప్పారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం కోడి పందేలు, జూద క్రీడల నిర్వహణను అడ్డుకునేందుకు అవ గాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ రోజుల్లో కోడి పందేలు, జూదక్రీడలు నిషేధానికి హైకోర్టు ఆదేశాలు అమలులో ఉన్నాయన్నారు. అలాగే మండలంలోని పెదకాపవరం గ్రామంలో జూద క్రీడల్ని నిషేధించినట్లు, గ్రామాల్లో 144 సెక్షన్ అమలులోఉందని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పాతపాటి శ్రీనివాసరాజు, కళారి రామకృష్ణ(రాము) తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపం దేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై కె.గంగాధరరావు తెలిపారు. బుధవారం ఉండి గ్రామ సచివాలయం వద్ద గ్రామ వలంటీర్‌లు, పంచాయతీ, సచివాలయ అధికారులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం సౌజన్య, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, కమతం బెనర్జీ, కార్యదర్శి శ్రీనివా సవర్మ తదితరులు పాల్గొన్నారు.



పెదకాపవరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు జూదాలకు దూరంగా ఉండాలి

సాక్షి, భీమవరం: విద్యార్థులు జూదాలకు దూరంగా ఉండాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వాసు, డి.పెద్దిరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌హెచ్‌బీఆర్ఎం, జాన్సీ లక్ష్మీబాయి మునిసిపల్ ఉన్నత పాఠశా లల్లో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సం బరాల్లో వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ విద్యా రంగంలోని సమస్యల పరిష్కారానికి పోరా టాలు చేయడమేగాక విద్యార్థుల్లో ఉత్తేజం నిం పేందుకు, వారిలో ప్రతిభను ప్రోత్సహించేం దుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుం దని వివరించారు. ముగ్గుల పోటీలు, మ్యూజి కల్‌చైర్స్, క్విజ్, షటిల్ వంటి పోటీలు నిర్వహిం చి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి దేవేంద్ర, మోహిని, గణేష్, జోసఫ్, ఉత్తమీ, వాసవి, నాగరాజు, శాంతి, దుర్గాప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

ట్రెజరీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న అధికారులు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందో త్సాహాల మధ్య నిర్వహించుకోవాలని జిల్లా రెవెన్యూ డివిజనల్ ఇన్‌చార్జి అధికారి దాసిరాజు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలను జిల్లా ట్రెజరీ అధికారి అదారి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొమ్మల కొలువు, రంగవల్లి ప్రధాన ఆకర్షణీయంగా నిలిచాయి. సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణలో కనువిందు చేశారు. ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేశారు.సహాయ ట్రెజరీ అధికారి అబ్దుల్ హకీం, ఎస్‌టీఓలు జె. రామారావు, ఇ.హిమబిందు, ఎ.రవివర్మ, పి.హరిబాబు, ఎ.శివాజీ, సీనియర్ అకౌంటెంట్లు జె.మౌనిక, పి.విశాలి, పి.వినీల, జి.చంద్రశేఖర రావు, పి.శ్రీని వాసరావు, ఎ.శ్రీనివాసరావు, ఎం.జగదీశ్వరరావు, పి.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనే మంచి చేస్తుంది

ఉండి: మనిషికి తన సత్ప్రవర్తనే మంచి చేస్తుందని ఎన్నార్పీ అగ్రహారం పేరిష్ పాస్టర్ రెవరెండ్ వి.నెహ్రూ అన్నారు. మంగళవారం రాత్రి ట్రినిటీ లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో పురుష సమాజ ప్రార్థనా కూడికను ప్రారం భించారు. సంఘ సీఆర్ డి.సునీల్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ ఎం.అబ్రహం, ఆలమూరి శ్యాంబాబు, చుక్కా శేఖర్, గుమ్మడి అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

డెమోక్రటిక్ పీఆర్‌టీయూ క్యాలెండర్ విడుదల

సాక్షి, భీమవరం: డెమోక్రటిక్ పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ భీమవరంలో బుధవారం విడుదల చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అం దించేందుకు శ్రమించాలన్నారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ సేవాదళ్ ఆధ్వర్యంలో పదో తరగతిలోని పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పసుమర్తి వెంకటేశ్వరరావు, యు.మణికుమార్, వి.వెంకట్రావు, పీవీఎస్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఈ శ్రమ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలి

సాక్షి, భీమవరం: ప్రధానమంత్రి శ్రమయోగిమాన్‌ధన్ పథకం అసంఘ టిత రంగ కార్మికులకు ఎంతో ప్రయోజనమని, ఈ శ్రమ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని కార్మికశాఖ సహాయ కమిషనర్ ఆకన లక్ష్మి అన్నారు. బుధవారం భీమవరం కార్మికశాఖ కార్యాలయంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు ఎస్.దుర్గారావు, కాకి శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరినాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

భీమవరం అర్బన్: దాళ్వా వరినాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని మం డల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. భీమ వరం మండలం దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామాల్లో బుధవారం పొలాల వద్దకు వెళ్లి రైతులకు దాళ్వా సాగుపై అవగాహన కల్పించారు. మండలంలో సుమారు 12 వేల ఎకరాలలో దాళ్వా సాగు చేపడు తున్నారని 3 వేల ఎకరాలలో వరినాట్లు పూర్తయ్యాయని ఏఓ చెప్పారు. ఆర్‌బీకే సెంటర్లలో యూరియా, 14-35-14, 10-26-26, 20-20 కాం ప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. వరినాట్లు వేసిన రైతులు త్వరితగతి ఈ క్రాప్ నామోదు చేయించుకోవాలని అన్నారు. విలేజ్ వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



కోపల్లె హైస్కూల్లో 1982-83 బ్యాచ్ విద్యార్థులు

కాళ్ల: 1982-83 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు కలిసేందుకు కోపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికైంది. బుధవారం పాఠశాలలో స్నేహితులను, కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలు సుకుంటూ కుశల ప్రశ్నలు వేసుకుంటూ రోజంతా కాల క్షేపం చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయు లను సత్కరిస్తూ గౌరవించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ అలరించాయి. మన్నే నాగరాజు, ఎస్. సత్యనారా యణ, జి.రామకృష్ణ, ఎ. కోదండరామయ్య, జి.నారాయణ రాజు, గణేశ్న రామకృష్ణ, ఎస్.రామాంజనేయులు, ఎస్. రామకృష్ణంరాజు, వి.లక్ష్మణరావు, జి.వెంకటేశ్వరరావు, లిం గరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: వాళ్లంతా పూర్వ విద్యార్థులు.. పాలకోడేరులో 1977 లో పదవతరగతి కలిసి చదువుకున్నారు. ఇంటర్నెట్ పుణ్యమా అని వాట్సప్ లో వకరికొకరు చాటింగ్ చేసుకుం టూ, ఎవరెవరు ఎక్కడున్నారో తెలుసుకుంటూ చివరకు మంగళవారం ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. పరస్పరం పలకరించు కుంటూ కుశల ప్రశ్నలు వేసుకుం టూ, సరదాగా గడిపారు.

కోడిపందేలపై దాడి.. 12 మంది అరెస్టు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహిస్తున్న కోడిపందేలపై ఎస్సై వి.అప్పలరాజు తన సిబ్బందితో దాడి చేశారు. గొల్లవానితిప్ప శివారులో కోడి పందేలపై దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి కోడి పుంజు, కోడి కత్తి, రూ.9వేల 130 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి. అప్ప లరాజు తెలిపారు.